M. Reg. No 3152

19-5-50 శుక్రవారము

# జమీన్ రైతు

2 అణా

"THE ZAMIN RYOT" An Andhra National Kisan Weekly, Nellore.

| సంపుటి 21 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 20 |
|---|---|---|

## విజయవాడ విశేషాలు ★★★

సముద్రపు ప్రక్కన చల్లగాలున్న మద్రాసులో, తీవ్రమయిన ఎండలుగా పరిగణింపబడే ఎండలు విజయవాడలో సుమారుగా పగటిలో ఎనిమిది, తొమ్మిది గంటలు ఉండిపోతుంటాయి. రాత్రిలో కప్పు. అంటార్కిటిక్ లో నుంచి మనుష్యులలా విజయవాడ మనుష్యులంతా ఆ ఎండలకు అలవాటు పడ్డారు.

అయితే యీ సంవత్సరం ఎండలు మరీ జాస్తి అయాయి. 20 దినాలుగా 110, 112 డిగ్రీలమధ్యగానే వేడిమివుంటున్నది. ఎండవుతోను నీడపట్టునైనా కాస్త చల్లగా వుండనీయకుండా వేడిగాడ్పులు, ఉడకపోయటం. తలుపులుకూడా వేసుకుంచే గోడల యిటికలు మధ్యనుండికూడా వేడి ఆవిరులు వస్తున్నాయి. అలా చూస్తుండగానే 116, 118 మధ్యకు హెచ్చి, చింతనిప్పులు కెలకోగే రెంటచింతల ఎండలను కూడా మించి, ఆంధ్రదేశానికేకాక ఉష్ణప్రాంతమయిన దక్షిణ భారతమునకు అంతటికీ అగ్రస్థానం వహించింది.

ప్రజాప్రతినిధి హోదాగలవారేగదా!

మొత్తం ఆంధ్రదేశంలోగల పంచాయితీలు సుమారుగా 8760. వీటిసభ్యులు 15 వేలమంది వుంటారు. అంటే వీరే రేపు రాబోయే రాష్ట్ర కాంగ్రెసు సభ్యులు 200 మందిని ఎన్నుకొనే అధికారులు. ఇక ఈఎన్నికలకు నిలబడేవారిసంఖ్య 60 వేల మందిగావున్నా ఆశ్చర్యపడనక్కరలేదు. 500 మంది ప్రాథమిక ఓటర్లకు ఒక్కొక్క బూతుచొప్పున పదివేల పోలింగుస్టేషన్లు స్థాపనకు చురుకుగా రిటర్నింగు ఆఫీసర్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

రిటర్నింగు ఆఫీసర్లంటే జ్ఞాపకంవస్తుంది. ఢిల్లీకి రాష్ట్ర కాంగ్రెసు, మంత్రుల వర్గాలనుండి వెళ్ళిన రెండు రాయబారవర్గాలవారికి సామరస్యం, పెద్దమనుష్యులు చేయనవసరంలేకుండానే లిస్టులు అఖిలభారత కాంగ్రెసు ఆమోదంపొందాయి. గుంటూరు జిల్లా విషయంలో హైకోర్టువారిని రిటర్నింగ్ ఆఫీసర్లుగా చేయడానికి రెండు వర్గాలవారు అంగీక

## ముప్పై ఆరు లక్షల మంది కాంగ్రెస్ ప్రాథమిక సభ్యులు ఎన్నికలలో పాల్గొంటున్నారు

ప్రకృతిసిద్ధమయిన ఉష్ణోగ్రత యిలాగ పెరుగుతోంటే పంచాయితీ ఎన్నికల రాజకీయ జ్వరం కూడా హెచ్చుఅవుతోంది. వాతావరణం చల్లబడే సరికి యీ జ్వరం తీవ్రతపొందే సూచనలు కనపడుతున్నాయి. అసలు యిప్పటి లక్షణాలు మాత్రం మధ్యలో సన్నిపాతములోకికూడా దింపేట్టువుంది.

అసలు యీ నాటికి ఆంధ్రదేశమంతా కాంగ్రెసు పంచాయితీ ఎన్నికలలో మునిగి తేలుతుండాల్సినదే గాని శ్రీ కళావారు అవసరమైన చోట్ల యీ ఎన్నికల కార్యక్రమం ఆపివేసే విషయంలో రాష్ట్ర కాంగ్రెసు మూడునాలుగు దినాలు [illegible] అవకాశమిస్తూ చేసిన అనుమతి ఫలితంగా నాలుగు రోజులు వెనకకు జరిగాయి.

ప్రాథమిక పంచాయితీల ఎన్నికలలో గెలుపొందినవారు రాష్ట్రకాంగ్రెసు సభ్యుల ఎన్నికలలో ఓటర్లు అవుతారు. మొత్తం ఈ జిల్లాలవున్న ఆంధ్రదేశమందలి ముప్పైఆరు లక్షలమంది కాంగ్రెసు ప్రాథమిక సభ్యులు యీ ఎన్నికలలో పాల్గొంటారు. దీనికి యిదివరకు ప్రభుత్వాలు శాసనసభల ఎన్నికలకు చేసిన సంరంభమంతా జరుగుతోంది. కాదూ మరి, రాష్ట్ర కాంగ్రెసు అంటే రాష్ట్రశాసనసభతో సరిసమానమైన ప్రజాప్రతినిధి హోదాగలవారేగదా!

...రించారు. కాని వ్యక్తి నిర్ణయాలవరకు వచ్చేసరికి లాటరీలువేసి నిర్ణయించవల్సి వచ్చిందంటారు. ఏమైనా ఈవిషయంలో రెండువర్గాలవారు కాస్త సమాధాన పడ్డారనే చెప్పాలి.

ఇకపోతే ప్రాథమిక పంచాయితీల ఎన్నికలను రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలకు ఒకటే మెనిఫెస్టో.

ప్రకాశం రంగా నాయకత్వాన పోరే రాష్ట్ర కాంగ్రెస్ వర్గమునకా, కళా పట్టాభుల నాయకత్వానపోరే మంత్రివర్గం మూలా కాంగ్రెసువాదులకా. ఎవరికి ఓటిచ్చి గెలిపించడం అనేది,

రేపు రాష్ట్రకాంగ్రెసు పెత్తనం ఎవరిచేతుల్లో పోతుందనేది మొదటి పంచాయితీ ఎన్నికల తర్వాత అందులోనుండివచ్చే రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలపైన ఆధారపడేవిషయం సుస్పష్టం.

అయితే యీసారి రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలు శాసనసభాఎన్నికలంత ప్రాధాన్యత వహించడానికి కారణాలు.

ఈనాడు రాష్ట్ర కాంగ్రెసు పెత్తనంలోకి వచ్చినవారు మూడేళ్ళవరకు చలనం లేకుండా వుంటారు.

ఈసంవత్సరంకాకపోతే వచ్చేసంవత్సరమైనా రాష్ట్ర, కేంద్ర శాసనసభలు ఎన్నికలు జరగనున్నవిగదా; రేపు వచ్చే రాష్ట్రకాంగ్రెసుచేతుల్లో ఆఎన్నికల అభ్యర్థులు నిలబెట్టే అధికారం వుంటుంది.

అసలుసమస్య యిది. ఈనాటి శాసనసభ సభ్యులు,మంత్రులు కావడానికి కారణం క్రిందటి ఎన్నికల్లో శ్రీ కళావారిగ్రూపు రాష్ట్రకాంగ్రెసు పెత్తనంలోవుండి నిలబెట్టిన అభ్యర్థులు, ఆనాడు నిష్ఫలులయినవారంతా రాష్ట్ర కాంగ్రెసును బలపరుస్తున్నారు. అదేవిధంగానే స్థానికసంస్థల ఎన్నికలు రాష్ట్ర కాంగ్రెసుపట్ల కొందరిలో [illegible] భావం పెంచాయి. వారంతా మంత్రివర్గంమువారికి అనుకూలురు అయ్యారు.

ఏమైనా ఇరుపక్షాలవారు రంగంలోదూకారు. రెండుపక్షాలవారిలో చాలా ఆశాభావం హెచ్చుగానే వుంది.

—[illegible]

## మద్రాసుకు జూన్‌లో పటేల్ రాక?

### మద్రాసు మంత్రి వర్గ పునర్నిర్మాణము, ఆంధ్ర నాయకుల మధ్య ఐక్యతా కృషిని గూర్చి చర్చించ గలడా?

మద్రాసు మంత్రివర్గ పునర్నిర్మాణము, ఆంధ్రుల రాజకీయ నాయక ఐక్యతా కృషి—ఈ రెండింటిని సమన్వయపరచి ఒక బహు జనాంగీకారమయిన పరిష్కార మార్గము సూచించడానికి సర్దార్ పటేల్ మద్రాసుకు జూన్ నెలలో రాగల అవకాశ మున్నదని తెలుస్తోంది.

ఆయన ప్రయత్నాలు సఫలీకృతమయితే పక్షంలో మంత్రివర్గ పునర్నిర్మాణం జరగడం కాక సంఖ్య పెరగవచ్చునని, ఇప్పుడున్న మంత్రివర్గంలో ఒకరిద్దరు వైదొలగవచ్చునని, ఎవరువున్నా ఎవరు వెళ్ళినా శ్రీ బెజవాడవారు మాత్రం సుస్థిరమని, పోతే శ్రీ కల్లూరువారు స్థానిక సంస్థల మంత్రిగా కాంగ్రెసు రాజకీయాల దృష్ట్యా అధికార దుర్వినియోగం చేస్తున్నారనే కారణంపై వారిని తొలగించాలని కొన్ని వర్గాలవారు కోరుతున్నా సాధ్యపడదని అంటున్నారు.

ఇక పోతే అసలు ప్రకాశం పంతులుగారికి పటేల్ ప్రత్యేకంగా అడగడంచేత మంత్రివర్గంలో చేరవచ్చునని అనుకుంటున్నారు.

కమ్యూనిస్టు ప్రమాద నిర్మూలనకు ప్రజల సానుభూతి సహకారాలు పొందడానికి ప్రకాశంగారి వంటి "పాప్యులర్" నాయకుడు మంత్రివర్గంలో "హోం డిపార్టుమెంటు" కు వుండడం అవసరమని అగ్రనాయకుల అభిప్రాయమని, అందుకే ఆయనను ఢిల్లీ పిలిపించి, మాట్లాడి, ఆయనచేత అవుననిపించుకొని, ఢిల్లీ సభ నోటీసులు రద్దు చేయించారంటారు.

ప్రకాశంగారి శాఖ నిర్వహణకు ఒప్పుకోకేముందు తన ప్రతి నిర్ణయము కడపటిదిగా ఉండి, కాబినెట్టు ఏమీ [illegible] వీలు లేకుండా ఉంటే సరకు పెట్టి ఆమోదము పొందితేనే చేబడతాడని కూడా తెలుస్తోంది.

ఇక ఆయనే మంత్రిగాకయితే, ఆయనతోపాటుగా మంత్రి అయే రెండవ సభ్యుడు ఎవరు అనే ప్రశ్నకు సమాధానం దొరకలేదు. తెన్నేటి విశ్వనాథంగారినా వెంకటరెడ్డిగారినా కాగలరా? ఏమో చూడాలి.

—మా విజయవాడ విలేకరి.



సరికొత్త

మర్ఫీ రేడియో

ఆగమనము!

సహజధ్వనితో సంగీతమునకు అమరత్వమును ఆపాదించు వెలకుమించిన గుణముగలది

టి. ఎ. 152 మాడల్

రు 325/- మాత్రమే.

అన్నివిధములైన గ్రామఫోనులు — రికార్డులు — పరికరములు

గ్రామఫోనుపిన్లు మా ప్రత్యేకత.

అన్నివిధములైన ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషనులు నిపుణముగా చేయబడును

YOUNG INDIA

జనరల్ రేడియో కంపెని,

ట్రంకురోడ్డు — నెల్లూరు.

జీవితకాలమంతా గాంధీజీ కలవరించిన గ్రామపునర్నిర్మాణమును
ప్రత్యక్షంగా నిరూపించిన మహత్తరచిత్రం.

**4-వ వారం** ★

బి.ఏ.సుబ్బారావు & శోభనాచల
జాయింట్ ప్రొడక్షన్

# పల్లెటూరిపిల్ల

ఈ క్రింది కేంద్రాలలో క్రిక్కిరిసిన
థియేటర్లకు ప్రదర్శింప బడుచున్నది

బెజవాడ : లక్ష్మీటాకీస్ – గుంటూరు : న్యూ సిటీ టాకీస్
తెనాలి : స్వరాజ్య – మచిలీపట్నం : బృందావనటాకీస్
ఏలూరు : గోపాలకృష్ణ – భీమవరం : వెంకటేశ టాకీస్
రాజమండ్రి : శ్యామలా – కాకినాడ : సినిమా మెజస్టిక్
విజయనగరం : పూర్ణా – అనంతపూర్ : రఘువీర్ టాకీస్
కర్నూల్ : రాధాకృష్ణ – విశాఖపట్నం : పూర్ణా
కడప : రావూఫ్ టాకీస్ – బళ్ళారి : ముబారక్
సికింద్రాబాద్ : మనోహర్ టాకీస్

★

త్వరలో:
ఒంగోలు ★ తణుకు ★ అమలాపురం



పూర్ణా రిలీజ్...

డైరెక్షన్... బి.ఏ. సుబ్బారావు

★ నేటినుండి నెల్లూరు క్రొత్తహాలులో చూడండి ★

Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press, 170 Thipparajuvarist, Nellore.